# AFTER 10th CLASS (పదవ తరగతి తరువాత)

### Education (విద్య)

- IIIT (No Entrance Exam)
- Polytechnic (CEEP / POLYCET)
- Intermediate
- ITI
- Other Diploma Courses (DET)
- Paramedical

### Entrance Exams (ప్రవేశ పరీక్షలు)

- Common Entrance Examination for admission into Polytechnic (CEEP/ POLYCET)
- Andhra Pradesh State Residential Junior Colleges (APRJC)
- Junior Entrance Test (JET)
- Diploma Entrance Test (DET)

### Jobs (ఉద్యోగాలు)

- Constable (BSF, CISF, ITBF, CRPF)
- Defence Jobs (Army, Navy, Air force)
- APSRTC (Conductor, Driver)
- Railway Jobs
- Postal Jobs
- ARO
- L.I.C. Agent
- Private Jobs
- Military Engineering Services (MES)
- Staff Selection Commission (SSC) Laboratory Clerks, Library Clerks, Constables etc)

### భ...భ.... భయమేల....

- మార్కుల కోసం కాకుండా సబ్జెక్ట్ మీద పట్టుకోసం కృషి చేయండి.
- సిలబస్‌ని కొండలా పెట్టుకోకుండా ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా చదవాలి.
- Doubts వస్తే వెంటనే నివృత్తి చేసుకోవాలి వాయిదా వేసుకోకూడదు.
- అనవసరమైన విషయాలు (సినిమా, టి.వి.) గుర్తుంచుకోకపోవడం కూడా మన జ్ఞాపక శక్తిని పెంచుతుంది.
- ఇష్టం వచ్చినట్లు కాకుండా ప్రణాళిక ప్రకారం చదువుకోవాలి.
- గత సంవత్సరం ప్రశ్నాపత్రాలను తీసుకొని నిరిష్టమైన టైమ్‌లో జవాబులు రాయాలి.
- చదివిన పాఠాల్లో ముఖ్యమైన అంశాలను బుల్లెట్ పాయింట్స్‌గా రాసుకోవాలి.
- తగిన విశ్రాంతి, నిద్ర, మంచి ఆహారం ఎప్పుడూ అవసరం.
- తేలికపాటి వ్యాయామం మెదడును శుభ్రం చేస్తుంది.
- ధ్యానం, యోగా జ్ఞాపకశక్తిని పెంచుతాయి.
- విజయాన్ని ఊహిస్తూ వుండడం శక్తిని ప్రేరణను ఇస్తుంది.

**He who asks a question is a fool for 5 min, he who does not ask a question remains a fool forever.**

# గ్రూప్ ఎంపిక సమయంలో విద్యార్థులు అవలంబించాల్సిన వ్యూహాలు, ఆయా గ్రూపుల ప్రత్యేకతలు మీకోసం..

పదోతరగతి అనంతరం వేయబోయే ప్రతీ అడుగు విద్యార్థుల జీవితంలో కీలకమెట్టు. భవిష్యత్‌ను నిర్దేశించుకొని జీవితంలో మంచిస్థాయిలో స్థిరపడాలి. దీనికోసం విద్యార్థి ఈ స్థాయి నుండే పక్కా ప్రణాళికతో ముందుకుపోవలసిన అవసరం ఉంటుంది. ఇందుకు తల్లిదండ్రుల ప్రోత్సాహం, సహకారం ప్రధానమైంది. పిల్లల అనుభవాలు లక్ష్యాలకనుగుణంగా వారిని తీర్చిదిద్దాల్సిన బాధ్యత తల్లిదండ్రులకు ఉంది. కొందరు తమ పిల్లలకు ఇష్టంలేకపోయినా మూస పద్ధతిలోనే వెళ్లడానికి ప్రయత్నిస్తే మరికొందరు మాత్రం తమ పిల్లల అభిరుచికి అనుగుణంగా అడుగులు వేయిస్తారు.

**ఇక్కడ నుండి జరిగే విద్యాప్రయాణంలో ఏమాత్రం తడబడినా అది కెరీర్‌కు భంగం కలిగిస్తుంది.**

అసలు పదో తరగతి పూర్తి అయిన తర్వాత విద్యార్థులు ఎలాంటి కోర్సుల్లో చేరాలి అని కూడా చాలామంది డోలాయమానంలో పడుతుంటారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు తమ ఆసక్తితోపాటు సామర్థ్యాన్ని గుర్తెరిగి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మార్గనిర్దేశనంలో కోర్సులు ఎంచుకుంటే అది వారికి ముళ్లబాట కాకుండా ఉంటుంది. పదో తరగతి ఫలితాలు విడుదలయ్యాయి.... అందుబాటులో ఎన్నో కోర్సులు... సాధారణంగా పదో తరగతి తర్వాత ఇంటర్మీడియెట్, పాలిటెక్నిక్, ఐటిఐ, ఒకేషనల్ కోర్సులు, ఐఐఐటీలు, పారామెడికల్ కోర్సుల్లో విద్యను అభ్యసించడానికి విద్యార్థులకు అవకాశం ఉంది. వీటిల్లో తనకి తగిన గ్రూపు ఎంచుకోవడం విద్యార్థికి కత్తిమీద సామే. విద్యార్థి దశలో అత్యంత నిర్ణయాత్మకమైనది ఇంటర్ అనేది నిర్వివాదాంశం. భవిష్యత్ అంతా ఇంటర్ మీదే ఆధాపడి ఉంటుందనేది వాస్తవం. డాక్టర్ అవుదామనే లక్ష్యం ఉండి ఎవరి ప్రోద్బలంతోనో వేరే గ్రూప్ ఎంచుకుంటే సాధించేది శూన్యం. విద్యార్థి అభిరుచికి అనువైన గ్రూపు ఎంచుకోవాలి, అప్పుడే సుస్థిర భవితకు పునాది పడుతుంది.

## ఇంటర్మీడియెట్

సాధారణంగా విద్యార్థులు పదో తరగతి తర్వాత ఇంటర్మీడియెట్‌లో చేరడానికి ఉత్సాహం చూపుతారు. సాంప్రదాయక కోర్సులతో పాటు తెలుగు సాహిత్యం, సంగీతం తదితర సబ్జెక్టులతో దాదాపు 30 కోర్సులు అందుబాటులో ఉన్నాయి. ఇంటర్మీడియెట్‌లో చేరే సమయంలోనే కెరీర్ విషయంలో ఆచితూచి వ్యవహరించాలి మన తోటి మిత్రులు చేరుతున్నారనో, కష్టం లేకుండా చదవాలన్న తపన కారణంగానో భవిష్యత్తును పాడు చేసుకోకుండా విద్యార్థులు తమలో నిబిడీకృతమైన సామర్థ్యాలను తట్టిలేపి జీవితంలో స్థిరపడే విధంగా కెరీర్‌ను ప్లాన్ చేసుకోవాలి. ఇంజనీరింగ్, మెడిసిన్, అగ్రికల్చర్ ఇలా చేరే కోర్సులు ఏదైనప్పటికీ ముందే నిర్ణయించుకుంటే మేలు. రాష్ట్ర ఇంటర్మీడియెట్ బోర్డు ఆధ్వర్యంలో నడుస్తున్న కళాశాలలో ప్రధానంగా ఐదు కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తున్నారు.
అవి :- MPC, Bipc, CEC, HEC, MEC

## ఏ గ్రూప్ అయినా... అవకాశాలు సమానం

ప్రస్తుత పరిస్థితుల్లో ఏ గ్రూప్ ఎంచుకున్నప్పటికీ ఇంటర్మీడియెట్ అర్హతగా పలు ఉన్నత విద్య, ఉద్యోగావకాశాలకు పోటీపడే అర్హత లభిస్తుంది. ఎంపీసీ విద్యార్థులకు త్రివిధ దళాల్లో కెరీర్‌ను ఖాయంచేసే ఎన్డీయే పరీక్ష రాయటానికి అర్హత లభిస్తుంది. ఇక గ్రూప్‌తో సంబంధం లేకుండా ఇంటర్మీడియెట్ అర్హత బ్యాంకింగ్ రంగంలో క్లరికల్ స్థాయిలో స్థిరపడే అవకాశం అందిపుచ్చుకోవచ్చు. రాష్ట్ర స్థాయిలో APPSC నిర్వహించే గ్రూప్-4 స్థాయి ఉద్యోగాలకు పోటీపడొచ్చు. ఇలా ఇంటర్మీడియెట్... కెరీర్ గమనంలో ఓ కీలక ఘట్టం. కాబట్టి గ్రూప్‌ల ఎంపికలో వ్యక్తిగత ఆసక్తులు, బలాలు, బలహీనతలు ఆధారంగా నిర్ణయం తీసుకోవాలి.

## ఇంజనీరింగ్ కెరీర్ MPC

మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీలను మెయిన్ సబ్జెక్టులుగా చదవాలన్న ఆసక్తి ఉన్నవారు ఈ కోర్సులో చేరవచ్చు. ఈ మూడు సబ్జెక్టులూ వేటికవే ప్రాముఖ్యం కలిగినవే. నిత్యజీవితంతో ముడిపడి, దాదాపు అన్ని రంగాలలో సంబంధం ఉన్న సబ్జెక్టు మేథమెటిక్స్ అయితే విస్తరిస్తున్న ఎలక్ట్రానిక్స్ / టెలికమ్యూనికేషన్ వంటి రంగాలకు సుశిక్షితులను అందించేది ఫిజిక్స్, మందులు, రసాయన పరిశ్రమలు వంటి ఎన్నిటిలోనే ఉపాధి / ఉద్యోగం పొందేలా విద్యార్థులను తీర్చి దిద్దేది కెమిస్ట్రీ. ఎంపిసిలో ఇంటర్ పూర్తిచేసిన అభ్యర్థులు భవిష్యత్తులో ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్స్, సివిల్, మెకానికల్, మెటలార్జీ

తదితర విభాగాల్లో ఇంజనీరింగ్ కోర్సును చేయవచ్చు. మన రాష్ట్రంలో ఇందుకోసం ఏటా ఎంసెట్‌ను నిర్వహిస్తున్నారు. వీటికి ఎంసెట్ మెరిట్‌తో పాటు ఇంటర్ మార్కులకు కూడా వెయిటేజ్ కల్పిస్తుండడం విశేషం. ఇక ప్రతిష్ఠాత్మక ఐఐటీలు, ఎన్ఐటీల్లో నిర్వహించే జేఈఈ, ఏఐఈఈఈ పరీక్షలతో పాటు బిట్స్ పిలానీ వంటి ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలల్లో కూడా ఎంపిసి పూర్తి చేసిన విద్యార్థులకు అవకాశం ఉంటుంది. జాతీయ డిఫెన్స్ అకాడమీలో కూడా చేరడానికి ఎంపిసి విద్యార్థులు అర్హులు. సాధారణంగా క్యాపస్ ఇంటర్వ్యూల ద్వారా ఇంజనీరింగ్ పూర్తయ్యేలోగానే చక్కటి జీతంతో బహుళజాతి కంపెనీలు ప్రతిభగల విద్యార్థులను ఆహ్వానిస్తున్నాయి. మరోవైపు, ఇంజనీరింగ్ తర్వాత గేట్ రాసి ఎంటెక్, క్యాట్ ద్వారా ఎంబిఏ వంటి కోర్సుల్లో కూడా ప్రవేశం పొంది ఉన్నత విద్యను అభ్యసించవచ్చు. ఇంజనీరింగ్‌పై ఆసక్తిలేనివారు ఎంపిసి తర్వాత బిఎస్‌సిలో తమకిష్టమైన కాంబినేషన్లతో చేరి డిగ్రీ చేయవచ్చు. అనంతరం బిఈడి వంటి వృత్తివిద్యాకోర్సులు/ఎంఎస్సీ కోర్సుల వైపు వెళ్లవచ్చు. తద్వారా పి.హెచ్.డి సైతం పూర్తి చేసుకుని రీసెర్చి స్కాలర్‌గా అధ్యాపక వృత్తిలో సెటిల్ కావచ్చు. ఇంటర్ ఎంపిసి తర్వాత ఐదేళ్ల ఇంటిగ్రేట్ ఎంఎస్సీ కూడా చేసే అవకాశాన్ని పలు విశ్వవిద్యాలయాలు కల్పిస్తున్నాయి. ఇవేకాకుండా ఫ్యాషన్ టెక్నాలజీ, లా, సీఏ, ఐసిడబ్ల్యుఏ, సీఎస్ వంటి ప్రొఫెషనల్ కోర్సుల వైపు మొగ్గు చూపే అవకాశం ఉంది.

## BiPc - లైఫ్ సైన్సెస్‌లో బెస్ట్ ఫ్యూచర్

కేవలం సైన్స్ అంటే ఇష్టం ఉండి వైద్యవృత్తి, అగ్రికల్చర్ సైన్సెస్‌ను కెరీర్ ఆప్షన్లుగా భావించే విద్యార్థులు ఎక్కువ బై.పి.సి గ్రూపు తీసుకొనేందుకు ఆసక్తి చూపిస్తారు. బాటనీ, జువాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ ప్రధాన సబ్జెక్టులుగా ఈకోర్సు ఉంటుంది. బైపిసి గ్రూపుతో ఎం.సెట్ ద్వారా మెడిసిన్ మాత్రమే కాకుండా బి.ఎస్.సి. అగ్రికల్చరల్, వెటర్నరీ సైన్స్, హార్టీకల్చర్, ఫిషరీస్, బి.హెచ్.యం.ఎస్.బి.డియస్.బి ఫార్మసీలో ప్రవేశం పొందవచ్చు. మెడిసిన్‌లో చేరడం సాధ్యంకాకపోతే సంప్రదాయ బిఎస్సీ కోర్సుల్లో చేరి అనంతరం ఎమ్మెస్సీ, పి.హెచ్.డి వంటి ఉన్నత చదువులు చదివి అధ్యాపక వృత్తిలో సెటిల్ కావచ్చు. పరిశ్రమల్లో కూడా ఉద్యోగాలు సంపాదించే అవకాశం ఉంటుంది. బైపిసి పూర్తి చేసిన విద్యార్థులు డీఫార్మసీ, బిఫార్మసీ, నర్సింగ్, ఫిజియోథెరపీ పారామెడికల్ కోర్సులు చేసి చక్కటి ఉద్యోగాల్లో స్థిరపడవచ్చు. బయోటెక్నాలజీ, మైక్రోబయాలజీ, జెనెటిక్స్, బయోకెమిస్ట్రీ వంటి అడ్వాన్స్‌డ్ కోర్సులకు కూడా మంచి డిమాండ్ ఉంది.

## CEC / MEC - ఎర్లీ ఆపర్చునిటీస్

CA (ఛార్టెడ్ అకౌంటెంట్), ICWA, CS వంటి ప్రొఫెషనల్ కోర్సులు పూర్తి చేయాలనుకునేవారు ఇంటర్‌లో సిఈసీ, ఎంఈసీల్లో చేరాల్సి ఉంటుంది. గణితంపై ఆసక్తిలేని వారి సిఈసీలో చేరొచ్చు. ఇటీవలి కాలంలో ఈ రెండు కోర్సులకు కూడా విపరీతమైన ఆదరణ పెరగింది. కేవలం ఇంజనీరింగ్, మెడిసిన్ రంగాల్లోనే కాకుండా కామర్స్ రంగంలో కూడా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఈ కోర్సుల్లో చేరి ప్రొఫెషనల్స్‌గా ఎదిగిన విద్యార్థులు నిరూపించారు. ఎంఈసీలో చేరిన వారికి అటు గణితం, ఇటు కామర్స్ రెండింటిపై పట్టు సాధించే అవకాశం ఉండి క్యాలిక్యులేషన్ ఓరియెంటెడ్ ప్రొఫెషనల్ కోర్సులను త్వరితగతిన పూర్తిచేయడానికి దోహదపడుతుంది. డిగ్రీలో బి.కాం., పిజిలో ఎం.ఏ, ఎంఫిల్, పిహెచ్‌డి వంటి కోర్సులు చేసి అధ్యాపక వృత్తివైపు కూడా వెళ్లే వెసులుబాటు ఉంటుంది.

## కాంపిటీటివ్ అప్రోచ్‌కు - HEC

ప్రస్తుత పరిస్థితుల్లో హెచ్‌ఈసీ సుస్థిర భవిష్యత్తుకు పునాది అని చెప్పొచ్చు. ముఖ్యంగా భవిష్యత్తులో పోటీ పరీక్షల ద్వారా గ్రూప్-4 మొదలు సివిల్స్ వరకు ఉండే వివిధ ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడాలనుకునే విద్యార్థులకు కలిసొచ్చే గ్రూప్ హెచ్.ఈసీ. ఈ గ్రూప్‌లో చేరాలనుకునే విద్యార్థులకు ఉండాల్సిన లక్షణాలు ఇవి. రచనా నైపుణ్యం, నిరంతరం అధ్యయనం, విస్తృతంగా ఉండే అంశాల నుంచి కీలకమైన వాటిని గుర్తించే సునిశిత పరిశీలన. వీటితో పాటు సామాజిక అంశాలపై అవగాహన, సమాజంలో నిరంతరం చోటుచేసుకనే పరిణామాలను విశ్లేషించే నైపుణ్యం. ఈ నైపుణ్యాలున్న విద్యార్థులకు అతికినట్టు సరిపోయే గ్రుప్ హెచ్‌ఈసీ.

ఉన్నత విద్య కోణంలోనూ హెచ్‌ఈసీకి అనేక అవకాశాలున్నాయి. బిఏలోనూ విభిన్నమైన స్పెషలైజేషన్లు (ఉదా- హొటల్ మేనేజ్‌మెంటు, టూరిజం అండ్ ట్రావెల్స్ మేనేజ్‌మెంట్, హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్, సోషల్ వర్క్, జర్నలిజం, పబ్లిక్ రిలేషన్స్, అడ్వర్టయిజింగ్ తదితర వృత్తి విద్యా తరహా కోర్సులు) అందుబాటులోకి వచ్చాయి. హెచ్‌ఈసీ పూర్తయ్యాక ఆయా యూనివర్శిటీలు అందిస్తున్న ఇంటీగ్రేటెడ్ లా కోర్సులో (5 Years) ప్రవేశించవచ్చు. ఎం ప్రతిష్ఠాత్మక సంస్థలో కోర్సులు పూర్తి చేసినా ప్రతి ఒక్కరి డ్రీమ్ ఐఏఎస్, ఐపిఎస్ వంటి కోర్సులపై ఉండడం మనం చూస్తుంటాం. డాక్టర్లు,

ఇంజనీర్లు, ఎంబిఏ గ్రాడ్యుయేట్లు కూడా సివిల్స్‌లో అర్హత సాధించడానికి పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, పొలిటికల్ సైన్స్, ఆంత్రోపాలజీ వంటి కోర్సులను ఎంచుకుంటున్నారు. వీటిని హెచ్ఈసీ కోర్సు పూర్తిచేసిన వారు సులభంగా ఆకళింపు చేసుకోవచ్చనే విషయం చాలామందికి తెలియదు. హెచ్ఈసీతో ఇంటర్ పూర్తి చేసినవారు బిఏ, ఎంఏ, ఎంఫిల్, పిహెచ్‌డి వంటి కోర్సులు పూర్తి చేసి అధ్యాపక వృత్తిని సైతం చేపట్టవచ్చు.

## పాలిటెక్నిక్

పదో తరగతి తర్వాత సాంకేతిక విద్యపట్ల ఆసక్తి ఉన్నవారు పాలిటెక్నిక్, ఐటిఐ ఎటిఐల నుండి కోర్సులను ఎంచుకోవచ్చు. మన రాష్ట్రంలో కొన్ని పాలిటెక్నిక్‌లు, ప్రింటింగ్ టెక్నాలజీ, లెథర్ టెక్నాలజీ, టెక్స్‌టైల్ టెక్నాలజీ, షుగర్ టెక్నాలజీ లాంటి అరుదైన కోర్సులను నిర్వహిస్తున్నాయి. పదో తరగతి తర్వాత ఇటీవల కాలంలో ఎక్కువ మంది పాలిటెక్నిక్ కోర్సువైపు మొగ్గు చూపుతున్నారు. ఆ కోర్సుకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉండటమే దీనికి కారణం. పది తర్వాత ఇంజనీరింగ్ డిప్లొమా చేరడానికి ప్రభుత్వం పాలిటెక్నిక్ ఎంట్రెన్స్ పరీక్ష (CEEP/POLYCET) నిర్వహిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలల్లో ఈ పరీక్షలో ర్యాంకు ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తున్నారు. సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్స్ వంటి విభాగాల్లో డిప్లొమా కోర్సులు అందుబాటులో ఉన్నాయి. ఇవి పూర్తయితే ఇ-సెట్ ద్వారా ఇంజనీరింగ్‌లో ద్వితీయ సంవత్సరంలో నేరుగా ప్రవేశించవచ్చు. మూడేళ్ల కాలవ్యవధి ఉండే ఈ కోర్సులు పూర్తిచేసిన తర్వాత అప్రెంటిష్‌షిప్ పూర్తిచేస్తే ఉద్యోగాలు లభించే అవకాశం ఉంటుంది. మరిన్ని వివరాలకు : apceep.nic.in

## ఒకేషనల్ కోర్సులు

ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ... సాధారణంగా ఇంటర్మీడియెట్ అంటే విద్యార్థులకు టక్కున గుర్తొచ్చే గ్రూపులివే. వీటితోపాటు అనేక ఇతర గ్రూపులూ ఇప్పుడు అందుబాటులో ఉన్నాయి. ముఖ్యంగా ఇటీవల కాలంలో ఇంటర్మీడియెట్ ఒకేషనల్ గ్రూపులకు ప్రాధాన్యం పెరుగుతోంది. వీటిలో ఆటోమొబైల్, అకౌంటింగ్ అండ్ ట్యాక్సేషన్, ఆఫీస్ అసిస్టెన్స్‌షిప్, ఎలక్ట్రానిక్స్, ఇంజనీరింగ్ టెక్నీషియన్, ఫ్యాషన్ గార్మెంట్ మేకింగమ్, హోటల్ ఆపరేషన్స్, కంప్యూటర్ గ్రాఫిక్స్ అండ్ యానిమేషన్స్, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్, అగ్రికల్చర్, బిజినెస్ అండ్ కామర్స్, కంప్యూటర్ అండ్ హ్యుమానిటీస్, ఇంజనీరింగ్ అండ్ టెక్నికల్, హెల్త్ అండ్ పారామెడికల్, హోంసైన్స్ వంటి విభాగాల్లో అనేకమైన రెండేళ్ల కోర్సులు ఉన్నాయి. వీటన్నింటికీ అర్హత పదో తరగతి. వీటిలో టెక్నికల్ గ్రూపుల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు నేరుగా పాలిటెక్నిక్ ద్వితీయ సంవత్సరంలో అడుగుపెట్టే అవకాశం లభిస్తుంది. అంతేకాక ఐటిఐ విద్యార్థులకు నేషనల్ కౌన్సిల్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ నిర్వహించే అప్రెంటీస్ పరీక్ష రాసి అవకాశం ఒకేషనల్ గ్రూపుల్లోని టెక్నికల్ గ్రూపు ఉత్తీర్ణులకు లభిస్తుంది. కానీ ఈ ఒకేషనల్ కోర్సులను అందించే కళాశాలల సంఖ్య పరిమితం. దీన్ని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులు తమకు అనుకూలమైన ఒకేషనల్ గ్రూప్ ఉన్న కళాశాలల్ని అన్వేషించాలి. ఈ గ్రూపుల్లో చేరాలనుకునే విద్యార్థులకు ప్రాక్టికల్ అప్రోచ్, క్షేత్రస్థాయిలో పనిచేసే సన్నద్ధత అవసరం. వృత్తివిద్య నేటి పోటీ ప్రపంచములో నిరుద్యోగ నిర్మూలనకు స్వయం ఉపాధి కల్పనకు దోహదం చేస్తుంది. పదో తరగతి తర్వాత ఒకేషనల్ కోర్సుల ద్వారా స్వల్పకాలంలోనే ఉద్యోగావకాశాలు సొంతం చేసుకోవచ్చు.

## ITI కోర్సులు

వృత్తి నైపుణ్యాలకు వేదిక 'ఐటీఐ' పదో తరగతి తర్వాత ముందుగా చిన్నపాటి ఉద్యోగంలో స్థిరపడాలనుకునేవారు ఐటీఐ కోర్సులను ఎంచుకుంటారు. ఇందులో టర్నర్, ఫిట్టర్, మెషినిస్టు, ఎలక్ట్రీషియన్, వెల్డర్, డీజిల్ మెకానిక్, మోటార్ మెకానిక్, డ్రాఫ్ట్‌మెన్ సివిల్, రిఫ్రిజిరేటర్, ఏసీ, కంప్యూటర్ ఆపరేటర్, ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ వీటిలో రెండేళ్ళ, సంవత్సర కాలపరిమితితో కూడిన కోర్సులు ఉన్నాయి.

## IIIT

పదవ తరగది తర్వాత ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్స్ చేయదల్చుకున్న అభ్యర్థులకోసం IIIT ప్రవేశ ప్రకటన విడుదల చేసింది. పదవ తరగతిలో మంచి మార్కులు వచ్చిన వాళ్ళు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు. ముఖ్యంగా గ్రామాల్లోని పేద విద్యార్థులకు ఉత్తమ ప్రమాణాలలో విద్య అందించు నిమిత్తం నాన్ రెసిడెన్షియల్ ప్రభుత్వ, జిల్లా పరిషత్ మరియు మున్సిపల్ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు వారి పదవ తరగతి స్కోర్‌కు 0.4% కలిపి ఎక్కు అవకాశం వచ్చేలా చేస్తారు. రాష్ట్రంలోని ఇతర కాలేజీలు, యూనివర్శిటీలతో పోలిస్తే ఇక్కడి విద్యావిధానం పూర్తిగా భిన్నం. అందుకే ఇంటర్మీడియెట్

నుండి కాకుండా పదవ తరగతి తర్వాత నుంచే విద్యార్థులనుచేర్చుకుంటారు. సిలబస్ ఐఐటీల స్థాయిలో ఉంటుంది. అంతర్జాతీయ ప్రమాణాలతో పేద పిల్లలకు విద్యను ఉచితంగా అందించడమే లక్ష్యం. కాకపోతే ఇతరత్రా అగ్రకులాల వారికి నామమాత్రపు ఫీజు ఉంటుంది. రెసిడెన్షియల్ కాబట్టి విద్యార్థి ఖచ్చితంగా క్యాంపస్‌లోనే ఉండి చదువుకోవాలి. ఫుడ్, అకామడేషన్, యూనిఫార్మ్, షూస్, బుక్స్, ల్యాప్‌టాప్ తదితర అన్నీ కూడా కాలేజ్ ప్రతీ స్టూడెంటకూ ఫ్రీగా ఇస్తుంది.

## ఎ.పి.ఆర్.జె.సి / ఎ.పి.ఆర్.డి.సి.

ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ గురుకుల జూనియర్ కళాశాలలకు మరియు డిగ్రీ కళాశాలలో చేరడానికి ప్రవేశ పరీక్ష (ఎ.పి.ఆర్.జె.సి. మరియు డిసి.-సెట్) ఉంటుంది. ఎ.పి.ఆర్.జె.సి. మరియు డి.సి. ప్రవేశ పరీక్షకు ఏటా లక్షకు పైగా విద్యార్థినీ, విద్యార్థులు పోటీపడుతున్నారు. అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలో చదివిన విద్యార్థినీ, విద్యార్థులు ప్రవేశ పరీక్షలో సాధించిన మెరిట్ ఆధారంగా, జూనియర్ కళాశాలలో ప్రాంతీయ ప్రాతిపదికపై, డిగ్రీ కళాశాలలో యూనివర్సిటీ ప్రాంతాన్ని అనుసరించి ప్రవేశం కల్పిస్తారు. ఆంధ్రప్రదేశ్ గురుకుల జూనియర్ కళాశాలలు రెండు రకాలు. 1) సాధారణ గురుకుల జూనియర్ కళాశాలలు 2) ముస్లింమైనారిటీ జూనియర్ కళాశాలలు, ఎ.పి.ఆర్.జెసి మరియు డి.సి. ప్రవేశపరీక్ష పూర్తిగా మల్టిపుల్ చాయిస్ విధానంలో ఉంటుంది. ఎ.పి.ఆర్.జె.సి. ప్రవేశపరీక్ష 10వ తరగతి సిలబస్ ఆధారంగా, ఎ.పి.ఆర్.డి.సి. ప్రవేశపరీక్ష ఇంటర్ సిలబస్ ఆధారం ప్రవేశపత్రం రూపొందిస్తారు. ప్రశ్నాపత్రంలో 150 ప్రశ్నలు వుంటాయి. వ్యవధి గం॥2-30 ని॥లు తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియంలో ఉంటుంది. మరిన్ని వివరాలకోసం : apresidential.gov.in

## జాబ్ ఓరియెంటెడ్ కోర్సులు

పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు ఇంటర్ ప్రత్యామ్నాయంగా పలు జాబ్ ఓరియంటెడ్ కోర్సులు కూడా అందుబాటులో ఉన్నాయి. హోటల్ మేనేజ్‌మెంట్, టూరిజం మేనేజ్‌మెంట్, ఫ్యాషన్ టెక్నాలజీ, ఏవియేషన్ వంటి కోర్సులు కాస్త ఖరీదైనప్పటికీ సృజనాత్మకత ఉన్న విద్యార్థులకు ఆయా రంగాల్లో చక్కటి అవకాశాలు కలిగిస్తున్నాయి. అయితే, ఈ కోర్సుల్లో చేరే విద్యార్థులు తాము చేరుతున్న విద్యాసంస్థలకు అఫిలియేషన్ ఉందా, ఉద్యోగ అవకాశాలు ఎలా ఉంటాయి తదితర విషయాలను క్షుణ్ణంగా పరిశీలించి నిపుణుల సలహా తీసుకుని చేరడం మంచిది. ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌ల్లో (ఐటిఐ) కూడా డీజిల్ మెకానిక్, ఫిట్టర్ వంటి స్వల్పకాలిక కోర్సులు అందుబాటులో ఉన్నాయి. ఐటిఐ కోర్సులతో పాటు అప్రెంటిస్‌షిప్ పూర్తి చేసిన వారికి రైల్వే, ఆర్టీసీల్లో ఉద్యోగాలు లభిస్తున్నాయి.

## ఉద్యోగావకాశాలు

పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు ఉద్యోగావకాశాలు కూడా ఉన్నాయి. రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు, స్టాఫ్ సెలక్షన్ కమీషన్, ఐబిపిఎస్ (బ్యాంకుల్లో క్లర్కు పోస్టులకు పరీక్ష నిర్వహించే సంస్థ), కానిస్టేబుల్స్, క్లర్కులు ఇలా ఎన్నో పోస్టులకు పదవ తరగతి ప్రాథమిక విద్యార్హతగా పేర్కొంటున్నారు. సాధారణంగా పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు 16 సంవత్సరాలు నిండి ఉంటాయి. కానీ, చాలా ఉద్యోగాలకు 18 ఏళ్ళు నిండి ఉండాలనే నిబంధన ఉంది. ఉద్యోగంలో స్థిరపడాలనుకునేవారు తరచూ ఇంటర్నెట్ వాడడం, ఎంప్లాయ్‌మెంట్ న్యూస్ వంటి పత్రికలు చదవడం వంటివి ఇప్పటినుంచే అలవరచుకుంటే మంచిది.

# స్వయం ఉపాధి (Self Employment)

పైన చెప్పిన రకరకాల అవకాశాలతో పాటు మనలోని సామర్థ్యాలను వెలికి తీసి పరిశ్రమలను స్థాపించేందుకు రకరకాల పథకాలు అందుబాటులో వున్నాయి. ఇందులో చాలా తక్కువ వడ్డీకి / వడ్డీ లేకుండా ప్రభుత్వం రుణాలను ఇస్తుంది. నిరుద్యోగులకు కొన్ని కోర్సులును కూడా నేర్పుతారు. గ్రామీణ ప్రాంతాలలో చదువు ఆపేసిన, నిరక్షరాస్యులైన యువతీ యువకులకు పదవ తరగతి కంటే తక్కువ వున్న వారికి ఇది చక్కని అవకాశం.

మరిన్ని వివరాలకోసం :

- **Setwin - Setwinapgov.org**
- **Ministry of Micro, Small and Medium Enterprises (msmc.gov.in)**
- **Rajiv Gandhi Udyami Mitra Yojana (RGUMY) rgumy.nic.in**
- **Prime Ministers Employment Generation Program (PMEGP)**
- **Other (apindia.gov.in/centralschemes1.aspx)**



Sarvapalli Radhakrishnan

# After Polytechnic

### Jobs

- IT/Communications Department
- Railway Jobs
- Automobile
- Medical Electronics
- Technical assistant in ARMY/NAVY
- Technical assistant in Military Engineering Services
- Lab Technician in Polytechnic/Engineering Colleges
- Lab Assistants
- Technical assistant /Jr. Engineer in defence Services
- Supervisors
- Contractors
- Assistant Engineers

### Education

- B.Tech/B.E (ECET)
- Degree /B.Sc.




**Abdul Kalam's Message to All**

1) Aim in Life
2) Acquiring the Knowledge
3) Hard work
4) Perseverance

# After I.T.I. (Industrial Training Institute)

### EDUCATION

- Polytechnic
- Advanced Training Course




### JOBS

- Defense Services
- Technician (in GAIL, ONGC etc.,)
- Para military forces (BSF/ CRPF)
- Railway Jobs
- Self Employment (Electrician, Technician, Welder & etc)

# Other Diploma Courses

### PARAMEDICAL

- Lab Technician
- Cardiology Technician
- ECG Technician
- Operation Theatre Technology Course
- Physiotherapy an occupational Therapy
- Nursing Assistant
- Electro Cardio Graph

### AGRICULTURE

- Agriculture / Seed Technician
- Veterinary
- Sericulture
- Fishery & Poultry
- Horticulture

- **Fine Arts**

# Job Oriented Courses by Different Organizations

- Entrepreneurship Development Program
- Automobile Mechanism
- Farm Machinery Mechanism & Tractor Driving
- Solar Drying
- Cell Phone Repairing
- Quilts & Bag Making
- Soft Toys
- Garment Making
- Garment Manufacturing
- Technology & Design (Modern) Crochet, Tatting and Knitting)
- Jute Related Products
- Solar Photovoltaic
- Solar Thermal
- House Wiring
- Motor Winding
- Zardozi / Embroidery
- Textile Printing & Dyeing
- Web Designing
- Data Entry Operator (DEO)
- Radio / TV Servicing
- Home Appliance Repairs
- Food Processing Trade

ఏ పరిస్థితులలో ఉన్నా నీ కర్తవ్యం నీకు గుర్తుంటే జరగవలసిన పనులు అవే జరిగిపోతాయి... - స్వామి వివేకానంద

# After Intemediate

## Education

- Degree / Graduation
- Degree Honours
- Integrated Degree
- B.Tech / B.E.
- Medicine
- Pharmacy
- L.L.B.
- C.A / CS /ICWA
- Nursing

**నోట్ :** ఇంటర్‌లో సైన్స్ గ్రూప్స్ తీసుకున్నవారు డిగ్రీలో ఆర్ట్స్ గ్రూపులు తీసుకోవడానికి అవకాశం ఉంది. కాని ఆర్ట్స్ గ్రూపు తీసుకున్నవారు సైన్స్ గ్రూపు తీసుకోవడానికి అవకాశము లేదు.

## Entrance Exams

- The All India Engineering Entrance Examination (AIEEE)
- Birla Institute of Technology and Science Admission Test (BITSAT)
- Teacher Training Course (T.T.C/DIETCET)
- Engineering Agriculture and Medicine Common Entrance Test (EAMCET)
- Indian Institute of Technology - Joint Entrance Examination (IIT-JEE)
- Armed Force Medical Centre (AFMC)
- All India Institute of Medical Science (AIIMS)
- National Institute of Fashion Technology (NIFT)
- Common Law Admission Test (CALT)
- Common Proficiency Test (CPT)
- National Defense Academy (NDA)
- Jawaharlal Institute of Postgraduate Medical Education and Research JIPMER
- IISC Bangalore for Bachelor of Science (B.S)
- AIPVT (All Indian Pre-veternary Test)
- ICAR (All India Council for Agricultural Research)

## Jobs

- Defence Jobs (Army, Navy & Airforce)
- Railway Jobs
- Bank Clerical Jobs
- Staff Selection Commission (SSC)
- APPSC (Group III & IV)
- Home Guards, Constable Jobs in all Defence forces
- VRO
- Postal Jobs
- LIC Jobs
- Medical Lab Technicians
- Private Jobs (Call Centre, Data)
- Entry, Sales Executive)
- Technician (in GAIL, ONGC etc.)

## Branches In Intermediate

***Science Groups :***


- Biology, Physics, Chemistry (BiPC)
- Mathematics, Physics, Chemistry (MPC)

***Arts Groups :***

- Commerce, Economics, Civics (CEC)
- Mathematics, Economics, Civics (MEC)
- History, Economics, Civics (HEC)

***Vocational Courses :***

- Engineering & Technology (Category-I)
- Agricultural (C-II)
- Home Science (C-III)
- Business & Commerce (C-IV)
- Paramedical (C-V)
- Humanities & Other (C-VI)
- Bridge Course (Theory & Practical)






ధైర్యం లేకుండా మనిషి ఏ రంగంలోను విజయం సాధించలేడు.

# After BiPC

**EDUCATION**

## DEGREE / GRADUATION

- B.Sc. Bio Chemistry
- B.Sc. Informatics
- B.Sc. Microbiology
- B.Sc. Molecular biology
- B.Sc. Bio Technology
- B.Sc. Life Sciences
- Bio Technology, Microbiology, Chemistry (BtMiC)
- Bio Technology, Biochemistry, Chemistry (BtMiC)
- Bio Technology, Zoology, Chemistry (BtZC)
- Botany, Zoology, Chemistry (BZC)
- B.Sc. Nursing
- Microbiology, Biochemistry, Chemistry (MiBiC)
- Microbiology, Chemistry, Computer Application (MiCCa)

## MEDICINE (EAMCET / NEET)

- Bachelor of Medicine and Bachelor of Surgery (M.B.B.S.)
- Bachelor of Dental Surgery (B.D.S.)
- Bachelor of Naturopathy and Yogic Science (B.N.Y.S.)
- Bachelor of Unani Medicine and Surgery (B.U.M.S.)
- Bachelor of Veterinary Science (B.V.S.C)
- Bachelor of Homoeopathic Medicine & Surgery (B.H.M.S.)
- Bachelor of Ayurvedic Medicinal Science (B.A.M.S.)
- B.Sc. Agricultural / B.Sc. Horiculture
- B.Tech Food Science & Technology
- B.Tech Biotechnology for Bi.P.C.
- B. Pharmacy for Bi.P.C.
- B.Sc. Home Science
- B.Sc. Radiography / B.Sc. Genetics
- Bachelor of Physical Education (B.P.Ed.) - 4 years
- B.Sc. Bioinformatics / Biotechnology /
- B.Tech / B.Sc. / M.Tech Nanotechnology


# After MPC

## B.TECH / B.E (EAMCET) - 4 YEARS

- CSE (Computer Science & Engineering)
- EEC (Electrical & Electronics Engineering)
- ECE (Electronics & Communciation Engineering)
- IT (Information Technology Engineering)
- Mechanical Engineering
- Civil Engineering
- Metallurgical Engineering
- Aeronautical Engineering / Automobile Engineering / Chemical Engineering / Agricultura Engineering / Industrial Engineering.
- (More than 200 different courses exists in B.Tech)

## DEGREE / GRADUATION

- Mathematics, Physics, Chemistry (B.Sc. Chemistry)
- Mathematics, Physics, Computer Science (B.Sc. Computers)
- Mathematics, Electronics, Computer Science (MECs) (B.Sc. Computers)
- Mathematics, Stastics, Computer Science (B.Sc. Computers)
- B-Pharmacy




# After CEC / MEC / HEC

- Bachelor of Commerce (B.Com)
- B.Com - Computer Applications
- B.Com (Honours)
- BA or B.Com Vocational / General
- Bachelor of Social Work
- Chartered Accountants (C.A.)
- I.C.A.I. (ICWAI) - Foundation
- Company Secretary (CS)
- Bachelor of Law (L.LB)
- Bachelor of Hotel Management (B.H.M)
- Bachelor of Management Studies (B.M.S)
- Bachelor of Air Hostess & Aviation (B.A.A)
- Bachelor of Fine Arts
- Geology
- Bachelor of Arts (BA)
- HEP (History, Economics, Political Science)
- EPP (Economics, Political Science, Public Admn.)
- BA Life Insurance
- B.A. Literature
- B.A. Psycology
- B.A. Journalism
- BA Sociology, Political Science
- Bachelor of Business Administrtion (B.B.A)
- Bachelor of Business Management (B.B.M)
- Desktop Publishing (DTP)
- Animation & Multimedia
- Tally / MS-Office / Hardware

జీవితంలో ధనంపోతే కొంత కోల్పోయినట్టు, కానీ వ్యక్తిత్వం కోల్పోతే సర్వస్వం కోల్పోయినట్లే....

# After Degree / Graduation

## Education

**Master of Science (M.Sc)**

- MSC Chemistry, Maths, Physics
- Oraganic Chemistry / Computer Science /
- Biotechnology / Biochemistry /
- Botany / Bioinformatics / Microbiology/ Zoology
- Nanotechnology / Physics / Nursing / Electronics.
- And Many

**Master of Arts**

- Psychology / Sociology / Economics / Social Work
- Master of Commerce (M.Com)
- Master of Financial Management (M.F.M.)
- Master of Law (LLM)

**Master of Business Administration (MBA)**

- Finance / Marketing / HR / Banking / IT /
- Media / Entrepreneurship / Hotel / Management
- Hospitality & Tourism Management /
- Retail Management / Shipping & Logistics
- Management & Many More

**Master of Computer Applications (M.C.A)**

## Entrance Tests

- ICET - Integrated Common Entrance Test.
- CAT - Common Admission Test
- MAT - Management Aptitude Test
- CAR - Indian Council for Agriculture Reserach
- GRE - Graduate Record Examination
- TOEFL - Test of English as Foreign Language
- University wise PG Entrance Tests
- IIT JAM - IIT Joint Admission for M.Sc.
- ICMR - Indian Council of Medical research for M.Sc. Virology
- ECET - Engineering Common Entrance Exam (For BSC Graduate)

మనం ఎంచుకొన్న ప్రతి వృత్తిలోను నిజాయితీగా వ్యవహరించి, విలువలతో కూడిన జీవనం గడపాలి. అప్పుడు నువ్వు ఈ సమాజానికి సేవ చేసినట్లే.

## Jobs

- Physical Fitness Trainer
- Hotel Management Jobs
- Public Sector Banks (PSB) - Clerical, P.O's
- APPSC (Groups)
- Union Public Service Commission (UPSC)
- Food Scientist
- Railway
- Drug Inspector
- Radiologist
- Lecturer-National Eligibility Test (NET)
- PSUS / Teaching / Navy
- Combines Defense Services
- Staff Selection Commission (SSC)
- And Many More

## దూర విద్య (Distance Education):

కుటుంబ సమస్యల వలననో, ఉద్యోగ వత్తిడివలననో రోజూ తరగతులకు వెళ్లడం వీలులేక చదువు మానేసిన వారికి ఇదో సువర్ణ అవకాశం. దూరవిద్య ద్వారా ఇంట్లోనే వుండి కాని, ఉద్యోగం చేసుకొంటూ గాని రోజూ తరగతులకు వెళ్లకుండానే మనం పై చదువులను పూర్తి చేయవచ్చును. దాదాపు అన్ని యూనివర్సిటీలు దూరవిద్య ద్వారా అన్ని కోర్సులను అందిస్తున్నాయి. ఇది పేద విద్యార్థులకు (ముఖ్యంగా 10వ తరగతి), ఉద్యోగస్తులకు చాలా ఉపయోగపడుతుంది.

**Take up one idea. Make that one idea your life - Think of it, dream of it, and live on that idea. Let the brain, muscles, nerves, every part of your body, be full of that idea, and just leave all every other idea alove. This is the way to success.**

# AFTER B.Tech / B.E.

## Education

**Master of Technology (M.Tech)**

- VLSI Engineering / Structure Engineering
- Computer Science & Engineering
- Power Electronics / Information Technology
- M.Tech Health , Safety & Environmental Engineering
- M.Tech Pipeline Engineering
- M.Tech Process Design Engineering
- M.Tech Petroleum Exploration
- M.Tech Power Distribution with specialization in Smart Grids and Many more

**MBA**

**M.S (Master of Science) from Abroad**


**Specialization Courses**

## Entrance Exams

- GATE
- CAT - Common Admission Test
- MAT - Management Aptitude Test
- GRE - Graduate Record Examination
- TOEFL - Test of English as Foreign Language
- Note : Eligible for all the exams which is mentioned at Degree block.

## Jobs

- BHEL
- BEL
- SAIL
- GAIL
- KELTRON
- IOCL
- BSNL
- ISRO
- NTCP
- DRDO
- BANK OFFICER
- RAILWAY
- CIVIL SERVICES
- INDIAN ARMY, NAVY & AIR FORCE
- Many other Private & Govt Jobs





మరిన్ని వివరాలకు :

www.sakshieducation.com

http://www.eenadupratibha.net

www.jagranjosh.com




ఏ వ్యక్తి అయినా, ఏ దేశమైనా ఉన్నత స్థితికి చేరుకోవాలంటే 3 లక్షణాలు అవసరం.

1. మంచి తనానికి ఉన్న శక్తి మీద అఖండ విశ్వాసం.
2. అసూయ, అనుమానం లేకుండా ఉండడం.
3. మంచిగా ఉండాలనుకునే వారికి, మంచి చేయాలనుకునే వారికి తోడ్పడం.

## EDUCATION ASSISTANCE

- Govt. Scholarships
  - Student Corner in www.ugc.ac.in
  - Schemes in www.mhrd.gov.in
- Bank Loans
- Social Service Organizations
- Many More...



# After MBBS / Medical

## Education

**MD (Doctor of Medicine)**

General Medicine
Cardiology
And Many

**MS (Master of Surgery)**

General Surgery
MS Opthalmology
MS Orthopaedics
E.N.T.
And Many

**MDS (Master of Dental Surgery) - Dental Colleges**

Orthodontics
Endodontic
And Many

**Diploma Medicine Courses**
**Duration :** 2 - 3 yrs.
Orthodontics (D. Ortho.)
Psychiatry (D.P.M.)
And Many

**CPS Course (College of Physicians & Surgeons)**
**Duration :** - 3 Years for FCPS & 2 years for CPS diplomas.

**Post Graduate Diploma (from Universities)**
**Duration :** - 2 Years

**DNB (Diplomat of National Board)**
**Duration :** - 3 Years (post MBBS), 5 years (for DNB Superspeciality post MBBS) & 2 years (post PG Diploma)

## Entrance Exams

- CMDPGEE
- AUSMMD
- Maharashtra PGD CET
- AIPGDEE
- KRLMPCA Bangalore PGCET
- NEET National Eligibility-cum-Entrance Test - PG
- All India Pre Medical / Pre Dental Test (AIPMT)
- And Many Other Entrance Exams from different Universities

## Jobs

- Indian Council of Medical Research
- Govt of National Capital Territory of Delhi
- Medical Services Recruitment Board (MRB)
- National Leprosy Eradication Programme Indira Gandhira Gandhi Central for Atomic Research
- All India Institute of Medical Science National Institute for Empowerment of Persons with Multiple Disabilities.
- National Institute of Technology
- And Private Hospitals
- And Own Clinic

## చదువవలసిన గొప్ప వ్యక్తుల జీవిత చరిత్రలు

| | | | |
|---|---|---|---|
| బాలగంగాధర్ తిలక్ | డా॥ బాబు రాజేంద్రప్రసాద్ | నెల్సన్ మండేలా | ఎమ్మెస్ స్వామినాధన్ |
| మహాత్మాగాంధీ | మంగళ్‌పాండే | మధర్ థెరిసా | శ్రీనివాస రామానుజం |
| లాల్‌బహదూర్ శాస్త్రి | ఝాన్సీలక్ష్మీబాయి | స్వామి వివేకానంద | సి.వి. రామన్ |
| భగత్‌సింగ్ | కొమరం భీమ్ | రమణమహర్షి | సుభాష్ పాలేకర్ |
| చంద్రశేఖర్ ఆజాద్ | కందుకూరి వీరేశలింగం | రామకృష్ణపరమహంస | జగదీశ్ చంద్రబోస్ |
| లాలాలజపతిరాయ్ | రాజారామమోహన్‌రాయ్ | శారదాదేవి | విక్రం సారాబాయి |
| నేతాజి సుభాష్ చంద్రబోస్ | గురజాడ అప్పారావు | గౌతమబుద్ధుడు | ఆర్యభట |
| సర్దార్ వల్లభాయ్‌పటేల్ | రవీంద్రనాథ్ ఠాగూర్ | కిరణ్‌బేడి | సచిన్ టెండ్యూలకర్ |
| అల్లూరి సీతారామారాజు | సర్వేపల్లి రాధాకృష్ణన్ | అన్నాహజారై | ధ్యాన్‌చంద్ లాంటి |
| సరోజినినాయుడు | అబ్దుల్ కలామ్ | రామజఠ్మలానీ | ఎందరో మహానుభావులు |
| బి.ఆర్. అంబేద్కర్ | మోక్షగుండం విశ్వేస్వరయ్య | | |

# చాలా ముఖ్యమైన విషయాలు - ఆచరించవలసినవి

- జీవితంలో గొప్ప వ్యక్తులు కావాలంటే మొదట మీకు మంచి వ్యక్తిత్వం ఉండాలి. మంచి ఆలోచనలు, మాటలు, పనులు, అలవాట్లు, ప్రవర్తనే మంచి వ్యక్తిత్వానికి పునాది.
- (మంచి) లక్ష్యం లేని జీవితం గాలికి ఎగిరే ఎండిపోయిన ఆకు వంటిది. లక్ష్యం ఉన్న జీవితం ఎక్కుబెట్టిన బాణం వంటిది.
- లక్ష్యాన్ని త్వరగా చేరుకోవాలంటే నిరంతర కృషి, పట్టుదల, శ్రద్ధ, ఏకాగ్రత పరిశీలనాత్మక దృష్టి ఖచ్చితంగా ఉండాలి.
- పదవ తరగతి జీవితానికి తొలిమెట్టు వంటిది. అన్ని పైచదువులకు, ఉద్యోగాలకు ఈ మార్కులను కొలమానంగా తీసుకుంటారు.
- విద్యార్థి దశ చాలా ముఖ్యమైనది. జీవితాంతం ఆనందంగా జీవించడానికి ఇప్పుడు మన సమయాన్ని వృథా చెయ్యకుండా శ్రద్దగా చదువుకోవాలి. ఇప్పుడు శ్రద్ధ వహించకపోతే తరువాత జీవితం కష్టాలతో, దు:ఖాలతో నిండి ఉంటుంది.
- రోజూ కనీసం 30 నిమిషాలు దినపత్రికలు చదవడం అలవాటు చేసుకోవాలి. తద్వారా పై చదువుకు అవసరమైన అనేక విషయాలు ముఖ్యంగా ప్రవేశ పరీక్షల తేదీలు, విధానాలు, పై చదువుల అవకాశాలు తెలుసుకోవచ్చు.
- మీ దగ్గర్లో జరిగే సాంస్కృతిక కార్యక్రమాల్లో వీలైనంత పాల్గొనండి. ఉపన్యాస, వ్యాసరచన, కవితారచన, పాటలు పాడే పోటీల్లో పాల్గొనాలి. మీరు ప్రస్తుతం ఆ పోటీలో గెలవకపోయినా వీటి వలన దీర్ఘకాలంలో మీ ఆత్మవిశ్వాసం, నైపుణ్యం, ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయి. మీకు లభించే ప్రశంసా పత్రాలు కూడా ఉపయోగకరం.
- మీ దగ్గర్లో ఉండే గ్రంథాలయాలను సమర్థంగా ఉపయోగించండి. మహాత్ముల, జాతీయ నాయకుల, సేవామూర్తుల జీవితచరిత్రలు చదవండి. మీరు ఎంచుకునే పుస్తకాలు లక్ష్యాన్ని సాధించడానికి ఉపయోగపడాలి. ఉదాహరణకు ఐ.పి.ఎస్ కావడం మీ లక్ష్యమైతే ప్రభుత్వపథకాలు, ఆర్థికవిధానాలు వివరించే యోజన లాంటి పత్రికలను, అలాగే ఐ.పి.ఎస్. కిరణ్‌బేడి వంటి వ్యక్తుల జీవిత చరిత్రలను చదవాలి.
- అన్ని విద్యలకూ, చదువులకూ మూలం శ్రద్ధ, ఏకాగ్రత. మీ ఏకాగ్రతను నాశనం చేసే వాటికి దూరంగా ఉండండి. ప్రార్థన, ధ్యానం ఏకాగ్రతను పెంచుతాయి. క్రమశిక్షణాయుతమైన జీవితం మీ వ్యక్తిత్వానికి వన్నె తెస్తుంది.
- పాఠశాల, కళాశాలల్లో N.C.C. చేయడం ద్వారా రక్షణ, భద్రతాశాఖల్లో (త్రివిధ దళాలు - ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్) పోలీసు ఉద్యోగాల్లో సులభంగా ప్రవేంచవచ్చు. ఈ సర్టిఫికెట్ ఉన్నవారికి విద్యలోను, ఉద్యోగాలలోను ఎక్కువ అవకాశాలుంటాయి. మీ కాలేజీలో N.C.C. లేనట్లయితే దగ్గర్లోని కాలేజీల్లో కూడా చేయవచ్చు.
- వేసవి సెలవులు మరియు ఇతర ఖాళీసమయాల్లో మీ నైపుణ్యాలు మెరుగు పరుచుకోవడానికి కృషి చేయాలి. ఉదాహరణకు కంప్యూటర్, టైపింగ్ నేర్చుకోవడం ద్వారా త్వరగా ఉద్యోగావకాశాలు లభిస్తాయి.
- అన్ని పోటీ పరీక్షలలోను అర్థమెటిక్, రీజనింగ్, ఇంగ్లీషు తప్పనిసరిగా ఉంటాయి. వాటిని సాధన చేయండి.
- ఇంగ్లీషు భాషను నేర్చుకోవడానికి నిరంతరం సాధన చేయాలి. మీ సబ్జెక్టులో కొన్ని పదాలకు ఇంగ్లీషు పదాలు తెలిసి ఉండడం తప్పనిసరి. డిగ్రీ తరువాత పై చదువులన్నీ ఇంగ్లీషు మీడియంలోనే ఉంటాయి. కావున ఇంగ్లీషు నిరంతరం సాధనచేయాలి.
- ఆటలంటే ఇష్టమున్నా లేకపోయినా ఏదో ఒక ఆట ఆడండి. మీకు ఏ ఆట ఇష్టం లేకపోతే కనీసం పరుగెత్తండి. మీకు కనీసం ఒక అవుడోర్ గేమ్ మరియు ఇండోర్ గేమ్ లాంటివి వచ్చి ఉండాలి. ఆటలు టీ.వీల్లో చూడడం కన్నా ఆడటమే ముఖ్యం. వీటి వలన మీ మెదడు మరింత చురుకుగా పనిచేస్తుంది.
- Internet అవకాశం లేనివారు 'Empolyment News' ని వారం వారం చదవడం ద్వారా ఎన్నో అవకాశాలను సులభంగా తెలుసుకొనగలరు.

| లక్ష్యం (GOAL) | | లక్ష్యం చేరుకొనుటకు మార్గం (HOW TO REACH) |
|---|---|---|
| I.A.S./I.P.S | → | 10th Class - Inter / Polytechnic - Degree - Civil Services Exam |
| S.I. | → | 10th Class - Inter / Polytechnic - Degree - S.I. Exam |
| Constable | → | 10th Class - Inter - Constable Exam |
| R.T.O / R.D.O / M.R.O / M.P.D.O | → | 10th Class - Inter - Degree - Group -1, Group - 2 Exam |
| V.R.O. | → | 10th Class - Inter - V.R.O. Exam |
| Advocate | → | 10th Class - Inter - Law Entrance Exam - Law Course |
| C.A. | → | 10th Class - Inter - C.P.T Exam - C.A Course |
| Doctor | → | 10th Class - Inter (BiPc) - EAMCET/AIIMS/AFMC Exam-M.B.B.S. |
| Engineer | → | 10th Class - Inter - EAMCET/IITJEE/AIEEE/BITSAT Exam - Engg. |
| Engineer | → | 10th Class - Polycet Exam - Polytechnic - ECET Exam - Engg. |
| Agriculture | → | 10th Class - Inter - EAMCET Exam - B.Sc. (Agriculture) |
| Primary Teacher | → | 10th Class - Inter - TTC (DIET) Exam - TTC Course - D.S.C Exam. |
| High School Teacher | → | 10th Class - Inter - Degree / B.Tech - Ed.set Exam -B.Ed. Course - D.S.C Exam. |
| Lecturer | → | 10th Class - Inter - Degree / B.Tech - P.G. Course - NET/ SET /JL |
| Pharmacy | → | 10th Class - Inter (MPC/BiPC) - EAMCET Exam - B.Pharmacy- D.Pharmacy |

## అమ్మ స్వచ్ఛంద సేవా సమితి ముఖ్యమైన కార్యక్రమాలు

- పేద విద్యార్థులకు సహాయం చెయ్యటమే చేయూత ప్రాజెక్ట్ లక్ష్యం
- వికాస్ ప్రాజెక్ట్ - వ్యాస రచన, వక్తృత్వ, క్విజ్, చిత్రలేఖనం లాంటి పోటీలు, వక్తిత్వ వికాసమునకు, కెరీర్ గైడెన్స్‌నకు సంబంధించిన తరగతులను నిర్వహించడం లాంటి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడం. విద్యార్థులు ఇతోధిక అభివృద్ధికి తోడ్పడుతుంది.
- నా అన్న వారు లేని అనాథలకు, వృద్ధులకు మేమున్నామనే భరోసాను ఇస్తుంది షేర్ & కేర్ ప్రాజెక్టు
- పర్యావరణ పరిరక్షణ, అవగాహనే సేవ్ ఎర్త్ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం.
- ఆపదలో ఉన్న వారికీ, థలసెమియా వ్యాధిగ్రస్తుల కోసం రక్త దానం చెయ్యడం, రక్త దాన శిభిరాలను ఏర్పాటు చెయ్యడం సేవ్ లైఫ్.
- అన్నం పరబ్రహ్మమ్ ప్రాజెక్టు - ఇందులో భాగంగా ఆసుపత్రులలోను, రోడ్లమీద ఉండే వారికి ఆహార పొట్లాలను పంపిణీ చేస్తాము.
- హెల్త్ సపోర్ట్ ప్రాజెక్టు - నిరుపేద రోగులకు ఆర్థిక సహాయం చెయ్యడం, మానసిక స్థైర్యాన్ని అందించడం.
- ప్రకృతి విపత్తులు సంభవించినప్పడు మంచి నీరు, ఆహారం, దుస్తులను, మందులు వంటి నిత్య అవసరాలను అందించడము ఫ్లడ్ రిలీఫ్.
- సమాచార హక్కు చట్టం - ఈ చట్టం ద్వారా సమాచారాన్ని రాబట్టి (ముఖ్యంగా గ్రామీణ) ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడము.

**మీరు మా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలనుకుంటే మాకు కాల్ చేయండి :** 9177999263, 9849685946, 9666664562

**Amma Social Welfare Association,** S.R. Nagar, Hyderabad. www.aswa.co.in
amma.aswa@gmail.com, Ph : 9177999263, 9032840686, 9951421424, 9966763755